🌐 : www.aknu.edu.in
✉ : nannayavani@aknu.edu.in
▶ : nannayanewstv
f : Adikavi Nannaya University
☏ : 9701293231

For Internal Circulation Only

# నన్నయ వాణి

An in-house Weekly Newsletter

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

Accredited by NAAC with 'B+' Grade, ISO 9001 : 2015 & AICTE Certified

గౌరవ సంపాదకులు
ఆచార్య కొప్పిరెడ్డి పద్మరాజు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య గోడి సుధాకర్
కులసచివులు

సంపాదకులు
డా.తలారి వాసు
సహాయాచార్య
తెలుగు శాఖ

పువ్వల ఆనంద్
ప్రజా సంబంధాల అధికారి
కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 4 | సంచిక : 23 | 04-03-2024 | పుటలు : 4



## మార్చ్ 8
## మహిళా దినోత్సవం

యత్రనార్యస్తు పూజ్యంతే
రమంతే తత్ర దేవతాః!

శుభాకాంక్షలతో.....

- నన్నయవాణి


# నన్నయలో నేషనల్ సైన్స్ డే

సమావేశంలో మాట్లాడుతున్న సైంటిస్ట్ కృష్ణమూర్తి



ఆదికవి నన్నయ యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో నేషనల్ సైన్స్ డే సెలబ్రేషన్స్ ను ఘనంగా నిర్వహించారు. వికసిత్ భారత్ కోసం స్వదేశీ సాంకేతికత అనే థీమ్ తో నిర్వహించిన కార్యక్రమాన్ని అతిథులు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. నన్నయ విగ్రహానికి, సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య కె.పద్మరాజు హాజరై సి.వి.రామన్ గొప్పతనాన్ని వివరించి విద్యార్థులు రామన్ వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మానవాళిని చీకటి నుండి వెలుగులోనికి నడిపించేది సైన్స్ అని అన్నారు. పీఎం-ఉష పథకంలో మంజూరైన రూ.20 కోట్లుతో ఆదికవి నన్నయ యూనివర్సిటీలో సైన్స్ అభివృద్ధికి అడుగులు వేస్తున్నామని తెలిపారు. సైన్స్ కు సంబంధించిన నూతన కోర్సులను విశ్వవిద్యాలయంలో ప్రారంభిస్తున్నామని చెప్పారు. నన్నయ యూనివర్సిటీ విద్యార్థులు సైన్స్ లో వినూత్న ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలన్నారు. విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పైథన్ ప్రోగ్రామింగ్ ఫర్ జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ (జి.ఐ.ఎస్.) పుస్తకాన్ని తీసుకువచ్చిన డా.కె.నూకరత్నం ను అభినందించారు.



జిఐఎస్ పుస్తకాన్ని ఆవిష్కరించిన విసి పద్మరాజు

విశిష్టాతిథిగా హాజరైన చైర్మన్ ప్రాజెక్ట్ అప్రైజల్ అండ్ మానిటరింగ్ కమిటీ - మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్, మాజీ డైరెక్టర్ నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ - ఇస్రో డాక్టర్ వై వి ఎన్ కృష్ణమూర్తి మాట్లాడుతూ గోదావరి జిల్లాల్లోని ప్రముఖ ఇంజనీర్లుగా వారి కుటుంబ అందించిన సేవలను, జ్ఞాపకాలను పంచుకున్నారు. మానవ సంబంధాలు, ఆర్థిక సంబంధాలు శాస్త్ర సాంకేతిక రంగాలతో ఆధారపడి ఉన్నాయని గుర్తుచేశారు. వివిధ సముద్రాలలోని వాతావరణాల పరిస్థితులను తెలియజేస్తూ శాస్త్ర, సాంకేతిక రంగాలు అందిస్తున్న సేవలను తెలియజేసారు. శాటిలైట్స్ నుండి సముద్రంలోని జాలర్లు వరకు టెక్నాలజీ అందుతుందని చెప్పారు. స్వదేశి సాంకేతికతను ఉపయోగించి వికసిత్ భారత్ ఆశయాలను 2024 కంటే ముందుగానే సాధించాలని తెలియజేసారు. చంద్రయాన్ 3, స్పేషియల్ డేటా, జి.ఐ.ఎస్., ఐ.ఓ.టి, రిమోట్ సెన్సింగ్ వంటి వివిధ అంశాలను ప్రస్తావించారు. శాస్త్ర సాంకేతిక రంగాలతో మానవ సంబంధాలు మరింత పెరగాలని ఆకాంక్షించారు.

రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో శాస్త్ర సాంకేతిక రంగాలు ఎంతో అభివృద్ధి చెందాయని నేటితరం యువత వాటిని పూర్తిగా సద్వినియోగం చేసుకొని ఉన్నత శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. సి.వి.రామన్ వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని సైన్స్ లో రాణించాలని చెప్పారు. నేడు నేషనల్ సైన్స్ డే తో పాటు రేర్ డిసీజెస్ డే ను కూడా జరుపుకుంటారని గుర్తుచేసారు.

తరువాత ఆచార్య జి.మురళికృష్ణ, డా.కె.నూకరత్నం రచించిన పైథన్ ప్రోగ్రామింగ్ ఫర్ జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ (జి.ఐ.ఎస్.) పుస్తకాన్ని వీసీ ఆచార్య కె.పద్మరాజు ఆవిష్కరించారు.

సైన్స్ డే సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలోని విజేతలకు సర్టిఫికెట్లను, జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డా.బి.జగన్మోహనరెడ్డి, సైన్స్ ఫ్యాకల్టీ డీన్ ప్రొఫెసర్ వై.శ్రీనివాసరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## మంచిమాట



మన సమాజంలో విద్యాధికులైన మహిళలపై ఎంతో బాధ్యత ఉంది. మన సంస్కృతి మహిళలకు వారసత్వంగా ఎన్నో మంచి గుణాలను,సున్నితమైన భావాలను ఇచ్చింది. తక్కిన దేశాలవారు దీనిని పోగొట్టుకున్నారు. గత 16 సంవత్సరాలుగా విదేశాలకు ప్రతి సంవత్సరం వెళుతున్నాను. అమెరికా మహిళలు భారతీయ మహిళల ముఖాలలోని ప్రశాంతతను, ఎంతో కళాత్మకంగా కట్టుకునే వారి చీరలను ఎంతో మెచ్చుకుంటూ అసూయతో చూడటం గమనించాను. భారతీయ మహిళలు ఎంత ప్రశాంతంగా ఎంత నెమ్మదిగా ఉన్నారో చూడు అంటూ తమలో తామే ఆశ్చర్యంతో అనుకుంటూ ఉంటారు.మన భారతీయ సంస్కృతి, ధ్యానంపై శ్రద్ధ ప్రతి భారతీయ మహిళలోనూ, పురుషులలోనూ ఉంటాయి.

- స్వామి రంగనాథానంద

# యువత దేశాభివృద్ధికి కృషి చేయాలి

## యువ సంవాద్ - భారతదేశంఏ2047 లో వీసీ పద్మరాజు

ప్రపంచంలో ఎక్కువ మంది యువత ఉన్న భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలని, దేశాభివృద్ధిలో యువత కీలక పాత్రను పోషించాలని వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. మంగళవారం ఆదికవి నన్నయ యూనివర్సిటీ సెమినార్ హాల్ లో ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో యువ సంవాద్ - భారతదేశంఏ2047 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వీసీ ఆచార్య కె.పద్మరాజు మాట్లాడుతూ 2047 నాటికి భారతదేశం ఏ విధంగా అభివృద్ధి చెందాలని యువత భావిస్తున్నారని లక్ష్యాలను, అభిప్రాయాలను తెలుసుకోవడానికి యువ సంవాద్ - భారతదేశంఏ2047 ప్రోగ్రామ్ చక్కని వేదిక అని తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ చెప్పిన పంచ ప్రాణ్ సూత్రాలను యువత పాటిస్తే దేశాభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశ లక్ష్యాలు, బానిసత్వం లేదా వలసవాద మనస్తత్వం వంటి జాడ్యాన్ని తొలగించడం, మన వారసత్వంపై గౌరవాన్ని పెంచుకోవడం, ఐక్యత మరియు సంఘీభావం, పౌరులలో కర్తవ్య భావం వంటి ఐదు సూత్రాలు దేశాభివృద్ధికి ఎంతో అవసరమని చెప్పారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మాట్లాడుతూ సమాజానికి సేవ చేయాలనే దృక్పథం కలిగిన ఎన్.ఎస్.ఎస్ వారికి ఇటువంటి సమాజహితమైన, అభివృద్ధి ప్రణాళికలు వివరించడం ద్వారా భవిష్యత్ కు బంగారు బాటలు వేయవచ్చునన్నారు. దేశాభివృద్ధి యువత చేతుల్లో ఉందని, యువత అనుకుంటే ఏ లక్ష్యాన్నైనా సాధించగలదని తెలియజేసారు. ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ ఆచార్య వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ యువజన మంత్రిత్వ శాఖ సూచనలతో నిర్వహిస్తున్న యువ సంవాద్ - భారతదేశంఏ2047 ఉద్దేశాలను, లక్ష్యాలను తెలియజేసారు. దీనిలో యువతను భాగస్వామ్యం చేస్తూ ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో వక్తృత్వ పోటీలను నిర్వహించామని, విశ్వవిద్యాలయంతో పాటు అనుబంధ కళాశాలల నుండి ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు హాజరై తమ అభిప్రాయాలను పంచుకున్నారని తెలిపారు. డీన్ సీడీసీ ఆచార్య కె.శ్రీరమేష్ "ఇండియన్ హెరిటేజ్ అండ్ కల్చర్" అనే అంశంపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా కీలకోపన్యాసం చేశారు. తరువాత వివిధ కళాశాల నుండి వచ్చిన ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లకు గ్రూప్ డిస్కషన్ నిర్వహించారు. అనంతరం వక్తృత్వ పోటీలలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు సర్టిఫికెట్టులను అందజేసారు. ఈ కార్యక్రమంలో డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య పి.సురేష్ వర్మ, కన్వీనర్ డా.ఎం.గోపాలకృష్ణ, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న వీసీ ఆచార్య కె.పద్మరాజు

# తెలుగు భాషాభివృద్ధికి కృషిచేద్దాం



అమ్మ భాష అయిన తెలుగు భాషను బ్రతికించడంలో ప్రతి ఒక్కరూ ముందు వరుసలో ఉండాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి కె. పద్మరాజు అన్నారు. బుధవారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ ఎస్ వి కె పి డాక్టర్ కేఎస్ రాజు, డిగ్రీ కళాశాలలో బుధవారం ఏర్పాటుచేసిన రెండవ అంతర్జాతీయ తెలుగు భాషా సదస్సును ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో ప్రిన్సిపాల్ డా. వై.వి.అప్పారావు ప్రారంభ ప్రసంగంలో తెలుగు భాష అందమైన భాషని, అమ్మ నేర్పిన భాషని ప్రస్తుతం మరుగున పడిపోవడం చాలా బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. తెలుగుభాషను కాపాడుకోవడానికి అందరూ కలిసి కృషి చేయాలని సూచించారు. తెలుగు సంపద సంచాలకులు, భారత ఉపగ్రహ సంస్థ ప్రతినిధి డా.మూర్తి రేమెళ్ళ మాట్లాడుతూ ఇటువంటి ప్రపంచ స్థాయి తెలుగుభాషా సదస్సును నిర్వహించడంపై స్థానిక డిగ్రీ కళాశాల యాజమాన్యానికి ప్రిన్సిపాల్ కి అభినందనలు తెలిపారు. మరుగున పడిపోతున్న తెలుగును బ్రతికించడం కోసం అందరూ నడుం కట్టాలని ఉద్ఘాటించారు.

**తెలుగు భాష పదజాలం మరుగున పడిపోతుంది...**

తెలుగు భాష పదజాలం రోజురోజుకు మరుగున పడిపోతుందని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి కె. పద్మరాజు అన్నారు. ప్రస్తుత రోజుల్లో తెలుగు భాష దానికున్న పదజాలం మరుగునపడి అనేక భాషల్లో కలిసిపోతున్నాయని అన్నారు. పదాలకు వాటి అర్థాలు కూడా చాలామందికి తెలియదని, దాని పరిరక్షణ కోసం కృషి చేయాలని కోరారు.ఆచార్య పర్వతనేని సుబ్బారావు, డా.వరప్రసాద్, సినీ గేయ రచయిత రసరాజు ఇలా వక్తులందరూ తెలుగు భాష గొప్పతనం, భాషకు ఉన్నటువంటి లోతు, భాష యొక్క పటిమ పూర్వకాలంలో తెలుగు భాషకు ఉన్నటువంటి ప్రావీణ్యత, ఎంతో మంది రాజులు తెలుగు భాషను పోషించినటువంటి విధానం దాని ఘనత అనేక విషయాలపైవక్తలు విశేషంగా వివరించారు. పెనుగొండ భాష్యం పాఠశాల బాల బాలికలు చేసిన అద్భుత నృత్య ప్రదర్శన తెలుగుతనం కళ్ళకు కట్టినట్లుగా కనపరిచారు. ఈ సదస్సులో కళాశాల అధ్యక్షులు పితాని సూర్యనారాయణ, కళాశాల సెక్రెటరీ కరెస్పాండెంట్ డా. కలిదిండి రామచంద్రరాజు, కళాశాల కోశాధికారి ఉద్దగిరి లవ కుమార్, తాడి నాగిరెడ్డి, ఇలాంటి అంతర్జాతీయ సదస్సులు జరిపించడానికి అవకాశం ఇచ్చిన నన్నయ యూనివర్సిటీ మరియు తెలుగు సంపద వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇలాంటి అంతర్జాతీయ సదస్సులు ఇంకా మరెన్నో జరగాలని, ఆకాంక్షిస్తున్నామని యాజమాన్యం తెలియజేశారు. ఈ సదస్సులో యూనివర్సిటీ తెలుగు ఆచార్యులు డా.కేవీఎన్ డి వరప్రసాద్ మరియు తెలుగు విభాగ విద్యార్థులను అభినందించారు. ఈ సదస్సులో వార్త ఎడిటర్ ఎ.వి.వి ప్రసాద్, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం నడుపల్లె శ్రీ రామరాజు,గారపాటి ఉమామహేశ్వరావు, తెలుగు భాషా పండితులు డేనియల్ నేజర్స్, సినీ గేయ రచయిత రసరాజు, విశ్రాంత తెలుగు అధ్యాపకులు డా.రంకిరెడ్డి రామ్మోహన్ రావు, కళాశాల అధ్యాపకులు సురేష్ బాబు, కళాశాల సిబ్బంది అనేక కళాశాలల నుంచి వచ్చిన తెలుగు అధ్యాపకులు, కవులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సంపాదకీయం



## శక్తిమంతురాలు!

మహిళ బలహీనురాలనేది ఒకనాటి మాట. ఆ మాటకు కాలం చెల్లింది. మహిళ సుకుమారి, కోమలి అనే వేళ్లూనుకుపోయిన భావనను సమాజంలో కూకటివేళ్ళతో పెకలించిన ధీశాలి మహిళ. మానసిక స్థైర్యంలో ఆమెదే పైచేయి.మహిళల్లో వయసుకుమించిన మానసిక పరిణతి కనిపిస్తుంది.నాలభైమూడేళ్ల తర్వాత కానీ కొలిక్కిరాని పురుషుల్లో పరిపక్వత మహిళలల్లో ముప్పైరెండేళ్ల లోపే వస్తుందని పరిశోధనలు తెలియజేస్తున్నాయి. మెదటిని సమర్థవంతంగా వాడుకోవటంలో మహిళకు నూటికి నూరు మార్కులు వెయ్యాలి. ఇంట్లో ఉన్న కొద్దిపాటి దినుసులతో అందరికీ కమ్మని భోజనాన్ని వండి వడ్డించినట్లు అతి తక్కువ బ్రెయిన్ సెల్స్ ను ఉపయోగించి ఎన్నో పనులు చక్కబెట్టగల శక్తి మహిళది.

అసలు ఈ సృష్టిలో తొలి రైతు మహిళే అయి ఉంటుంది.బిడ్డల కడుపునింపాల్సింది అమ్మే కాబట్టి వారి ఆకలి తీర్చడానికి వ్యవసాయ ఆవిష్కర్తగా మారి ఉంటుంది. అడవిని సుక్షేత్రమైన మాగాణిలా మార్చేసి ఉంటుంది.ఆహారం కోసం పండించిన ధాన్యరాశుల్ని రాబోయే అవసరాల కోసం ఒబ్బిడి చేసి గృహంలాంటి గుహల్లో దాచేసి ఉంటుంది. ఆకలి అని పిల్లలు అరవకముందే వండి వడ్డించేసి ఉంటుంది. ఆమె పండించిన తిండి గింజలే కాలప్రవాహంలో పంట అయింది.నేల ఆస్తిగా ఎప్పుడు మారిందో నివాసాలు గ్రామాలుగా మారాయన్నమాట.

కడుపును పండించుకున్న ఆమె పంటలూ పండించింది.ఇంటిని తీర్చిదిద్దుకుంది. బహుశా పురుషుడు కడుపుమంటకొద్దీ కొన్నిటికే ఆమెను పరిమితంచేసి పెత్తనాలన్నీ తన ఆధీనంలోకి తెచ్చుకొని ఉంటాడు. రైతు అంటే మగాడు అనే అర్థాన్ని సాధించుకున్నాడు.

రైతు అంటే కర్షకురాలు అని నిఘంటువులో లేకపోయినా పొలాల్లో, పెరట్లో,కుండీలలో,మిద్దెల మీద మహిళలు ఎన్ని పంటలు పండిస్తున్నారు. మగాడు పంటలు పండించాలంటే మహిళ నాట్లు వెయ్యాలి, కలుపు తీయాలి,పంట కోయాలి.చేటతో చెరగాలి. జల్లించాలి.ఓపికగా గింజల్ని బాగు చేయాలి. ఇంటికి చేరిన తర్వాత కడిగి వండాలి,వడ్డించాలి.మరి మగాడు మట్టి మీద తనకే అధికారం ఉందంటే ఎలా?

నాలుగు ఎకరాల్లో నలభై పంటలు పండించే మహిళలున్నారు. బంగారంలాంటి భూమిలో నాలుగు కంకులు, రెన్నెలు,జొన్నలు,గింజలు పండితే నలభై తులాల నగలు కొన్నంతగా సంబరపడిపోతారు.చిరుధాన్యాలకు చిరునామాగా కనుమరుగైపోతున్న పంటల్ని మళ్లీ అందిస్తున్నవారున్నారు.మష్రుమ్ పండించే మహాలక్ష్ములున్నారు. చింతపండునీళ్లతో చారుకాసి అతిథుల్ని మెప్పించే చాకచక్యం మహిళ సొంతం. పైసా ఖర్చు లేకుండా ప్రకృతి సేద్యం,అంగుళం నేల వదలకుండా పుడమితల్లి ఆశల్ని మొలకెత్తించేవారున్నారు. తొమ్మిది మాసాలు బిడ్డని కడుపులో దాచుకున్న తల్లి మట్టిని కన్నతల్లిగా భావించి ఎన్నో రకాల పంటలు పండించే మహిళలున్నారు. ఇల్లు,వాకిలి, సంసారం... కేవలం వీటితోనే సరిపెట్టుకోకుండా పలుగూ పారలతో,కత్తీ కొడవళ్ళతో పొలం గట్లపై కనిపిస్తూ సమాజానికి అన్నం పెడుతూ వెలిగిపోతున్న మహారాణి మహిళ.

**భోజ్యేషు మాతా! మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తల్లీ!!**

## జిబిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విజిట్ చేసిన వీసీ






జాతీయ వైజ్ఞానిక దినోత్సవం 2024 ను పురస్కరించుకొని అనపర్తి జిబిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో భాగమైన జిబిఆర్ ఏసీ క్యాంపస్ చే ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడిన అయామ్ ద ఆరెటర్ గ్రాండ్ ఫినాలే కు మరియు సైన్స్ ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్ కు ఆదికవి నన్నయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పద్మరాజు ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థుల ఆరేటర్ ప్రదర్శనను ప్రత్యక్షంగా వీక్షించారు విద్యార్థులుతయారు చేసిన వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టను సందర్శించి విద్యార్థుల ప్రతిభను, తల్లిదండ్రుల ప్రోత్సాహాన్ని , విద్యాసంస్థల విద్యా ప్రణాళిక గురించి కొనియాడారు. వీసీ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను కేవలం సక్సెస్ మాత్రమే కాకుండా విద్యార్థి తనకు ఎదురయ్యే సమస్యల్ని ఎలా పరిష్కరించాలో, ఎలా ఎదుర్కోవాలో కూడా తర్ఫీదు ఇవ్వాలని కోరారు. ఉపాధ్యాయులను ఉద్దేశించి విద్యార్థులలో నిగూఢంగా దాగిన ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించాలని సూచించారు. విద్యాసంస్థలు చేపడుతున్న కార్యక్రమాలు విద్యార్థుల్లో వైజ్ఞానిక దృష్టిని పెంచే విధంగా ఉంటాయని మేనేజ్మెంట్ ని అభినందించారు. టెక్నాలజీ మైకంలో పడి విలువలను మర్చిపోకూడదని, విలువలను పెంపొందించేలా టెక్నాలజీని ఉపయోగించుకోవాలని తప్పు మార్గంలో ఉపయోగించకూడదని తల్లిదండ్రులకు ,విద్యార్థులకు సిబ్బందికి సూచించారు. అనంతరం ఆరేటర్ కాంటెస్ట్ మరియు ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్లో పాల్గొన్న విద్యార్థులకు వీసి బహుమతి ప్రదానం చేశారు.

## గూడెం క్యాంపస్‌లో సైన్స్ డే ప్రోగ్రాం



ఆదికవి నన్నయ యూనివర్సిటీ తాడేపల్లిగూడెం క్యాంపస్ లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మన జీవితంలో సైన్స్ యొక్క సహకారాన్ని గుర్తుచేసుకోవడానికి, శాస్త్రీయ సూత్రాలు మరియు ఆవిష్కరణలపై లోతైన అవగాహనను పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతారని క్యాంపస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి.అశోక్ హాజరయ్యారు. ఈ వేడుకలో వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు సైన్స్ డే యొక్క ప్రాముఖ్యతను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమం ఇంటర్ డిసిప్లినరీ పెంపొందించడానికి మరియు విశ్వవిద్యాలయ సమాజంలో శాస్త్రీయ విచారణ మరియు ఆవిష్కరణల సంస్కృతిని ప్రోత్సహించడానికి ఒక వేదికగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ కోర్స్ కోఆర్డినేటర్లు మరియు సంబంధిత సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు.




## చక్రద్వారబంధంలో పల్స్ పోలియో కార్యక్రమం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఎన్ఎస్ఎస్ యూనిట్ దత్తత గ్రామమైన చక్రద్వారబంధం గ్రామంలో పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు దోహదపడతాయని నినాదాలు చేస్తూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చక్రద్వారబంధం గ్రామంలో పర్యటించి, ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎం. గోపాలకృష్ణ పర్యవేక్షణలో వైద్య సిబ్బంది స్థానిక అధికారుల సహకారంతో పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.



## ఉమెన్స్ డే సందర్భంగా క్రీడా పోటీలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఉమెన్స్ సెల్ ఆధ్వర్యంలో సాహిత్య మరియు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి 29 నుంచి మార్చి 5వ తేదీ వరకు విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఈ పోటీలు జరుగుతున్నాయి. విశ్వవిద్యాలయ మహిళా అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది విద్యార్థినీలు ఈ పోటీలలో చురుగ్గా పాల్గొంటున్నారు. రన్నింగ్, వాకింగ్, వ్యాసరచన షాట్ పుట్, టెన్నికాయిట్, బ్యాట్మెంటన్, కుర్చీల ఆట, త్రోబాల్ వంటి పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలను ఉమెన్ సెల్ కోఆర్డినేటర్ డా.కె. నూకరత్నం, కన్వీనర్ డా.కె.దీప్తి, క్రీడా కార్యక్రమాలు డా.కె.బాల సత్యనారాయణ,సాహిత్య కార్యక్రమాలు డా.జి.కీర్తిమరిట నిర్వహిస్తున్నారు. వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళా మణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో వీసీ ఆచార్య కె పద్మరాజు, రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్ చేతుల మీదుగా బహుమతులను అందిస్తారు.

## ఏఎస్పీ చెంచిరెడ్డి ని సన్మానించిన రిజిస్ట్రార్



తూర్పుగోదావరి జిల్లా అడిషనల్ ఎస్పీ ఎల్ చెంచిరెడ్డిని రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్ శాలువాతో సన్మానించి మొక్కను అందజేశారు. ఇటీవల విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన అడిషనల్ ఎస్పీ రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్ ను కలిసి పలు విషయాలపై చర్చించారు. విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్, మాదకద్రవ్యాలతో కలిగే దుష్ఫలితాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామని, పోలీసుశాఖ నుండి ఉన్నతాధికారులు హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించాలని రిజిస్ట్రార్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య డి.జ్యోతిర్మయి, డా.బి. జగన్మోహన్ రెడ్డి, డా.పి. వెంకటేశ్వరరావు, హాస్టల్ వార్డెన్ డా.ఎన్.ఉదయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# దివాన్ చెరువులో ఎన్.ఎస్.ఎస్ స్పెషల్ క్యాంప్




దివాన్ చెరువులోని సచివాలయం -2, ఎస్.సి.పేటలో అదికవి నన్నయ విశ్వవిద్యాలయం, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఎన్.ఎస్.ఎస్. యూనిట్ -1 స్పెషల్ క్యాంప్ ని ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డా.పి. విజయనిర్మల అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఆదికవి నన్నయ యూనివర్సిటీలోని 290 ఎన్.ఎస్.ఎస్ యూనిట్లు ఉన్నాయని, రాష్ట్రంలోనే ఎక్కువ యూనిట్లుతో నన్నయ విశ్వవిద్యాలయం విస్తృత సేవలను అందిస్తుందని తెలియజేసారు. సైన్స్ కాలేజ్ ఎన్.ఎస్.ఎస్. యూనిట్ -1 ఆధ్వర్యంలో దివాన్ చెరువును దత్తత తీసుకోవటం అందులో ఇలాంటి కార్యక్రమాలు చేయటం హర్షణీయమన్నారు. మార్చి 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు జరిగే కార్యక్రమాల్లో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు చరుగ్గా పాల్గొనాలని సూచించారు.చక్కని కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎన్.ఎస్.ఎస్. యూనిట్ 1 ను అభినందించారు. సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.పి.విజయనిర్మల మాట్లాడుతూ ఈ క్యాంప్ దివాన్ చెరువు అభివృద్ధి కోసం ఉపయోగపడుతుందన్నారు. ఈ క్యాంప్ వారం రోజులు పాటు ఏడు విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలియజేసారు. ఎస్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.ఎస్.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ మార్చి 1న గౌతమి నేత్రాలయం సహకారంతో కంటి వైద్య శిబిరం, అస్త్ర డెంటల్ కేర్ సహకారంతో దంత వైద్య శిబిరం నిర్వహించామని, మార్చి 2న స్థానికంగా సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. 3న మొక్కలు నాటే కార్యక్రమం, 4న ఫాడ్ ఇన్ ప్లాస్టిక్ పై అవగాహన కార్యక్రమం, 5న స్వచ్ఛ్ భారత్, 6న ర్యాలీ ఆన్ రోడ్ సేఫ్టీ, 7న సోషల్ సర్వీస్ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేసారు. క్యాంప్ కు సహకరించిన వీసీ ఆచార్య కె.పద్మరాజు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, గౌతమి ఐ ఇన్స్టిట్యూట్ సెక్రటరీ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డా.వి.వి.కుమార్, డా. రాజు, డా.తిరుమలరావు, డా. రాజేష్, ప్రోగ్రాం మేనేజర్ కమలేష్, అస్త్ర డెంటల్ కేర్ డా.రమ్య మాధురి, డా.ప్రభాకర్, సచివాలయం సెక్రటరీలు కిరణ్, రమేష్ లకు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధ్యాపకులు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు, వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# తెలుగు భాషను విద్యార్థులకు మరింత అలవర్చాలి



తెలుగు భాషను మార్కుల కోసం కాకుండా విద్యార్థులకు, పిల్లలకు మరింత అలవర్చాలని నన్నయ యూనివర్సిటి రిజిస్ట్రార్ ఆచార్య గోడి సుధాకర్ అన్నారు. రెండవ అంతర్జాతీయ తెలుగు భాషా సదస్సు రెండవ రోజు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముగింపు సభకు డా.రంకిరెడ్డి రామమోహన్ రావు స్వాగతం పలుకగా ప్రిన్సిపాల్ డా.వై.వి.వి.అప్పారావు అధ్యక్షత వహించారు.రిజిస్ట్రార్ మాట్లాడుతూ మనసుభాషను మించిన మాతృభాష వుండదన్నారు. యుజిసి కూడా ప్రాంతాల వారిగా మాతృభాషను బట్టి వైద్య, ఇంజినీరింగ్ రంగాలలో సైతం బోధన అలవర్చేలా చర్యలు చేపట్టిందన్నారు. కొంతమంది విద్యార్థులు మార్కుల స్కోరింగ్ కోసం సంస్కృతం ఎంచుకుంటున్నారని నూటికి నూరుశాతం మార్కులు వచ్చినా అవి ఉపయోగపడవన్నారు. ప్రతి ఒక్కరు విభిన్న భాషలు నేర్చుకొనేందుకు కృషిచేయాలన్నారు. వార్త దినపత్రిక అసోసియేట్ ఎడిటర్ ఎ.వి.వి.ప్రసాద్ మాట్లాడుతూ భాషకు పత్రికలు ప్రయోగశాలలు అన్నారు. భాష నిత్యనూతనం అని పత్రికలు కొత్తకొత్త పదాలను సృష్టిస్తూ భాషను పరిపుష్టం చేస్తున్నాయన్నారు. మారుతున్న కాలంలో భాషలో అనేక మార్పులు వస్తున్నాయని ఆ మార్పులను పత్రికలు ప్రతిబింబిస్తుంటాయన్నారు. సంపాదకులు కొత్తకొత్త పదాలను, పదబంధాలను సృష్టించారన్నారు. ఉదాహరణకు అనామతు పద్దు, వాయిదా తీర్మానం, ఎగువ సభ, దిగువ సభ, అవిశ్వాస తీర్మానం వంటి పదాలు ఇప్పుడు తరచుగా వాడుతున్నారని ఈ పదాలన్నీ పత్రికలు సృష్టించినవేనన్నారు. భాష సజీవమేనని దానికి ఎటువంటి ముప్పులేదన్నారు. ఆకాడమీలు యూనివర్సిటీలు, ప్రొఫెసర్లు చేయలేని పనిని పత్రికలు, జర్నలిస్టులు చేస్తూ భాషను సజీవంగా ఉంచుతున్నారన్నారు. విద్యార్థులు పత్రికలు తప్పనిసరిగా చదవాలని కోరారు. ప్రిన్సిపల్ అప్పారావు మాట్లాడుతూ మాతృభాష కళ్ళు అయితే ఇతర భాషలు కళ్ళజోడువంటివి అన్నారు. వైవిధ్యాన్ని కాపాడుకోవాలంటే మాతృభాషను అధ్యయనం చేయాలని పరిమి రామనాధశర్మ అన్నారు. డా.మూర్తి రేమెళ్ళ, కళాశాల కరస్పాండెంట్ డా.కె. రామచంద్రరాజు, ఉద్దగిరి లవకుమార్, డేనియల్ నేజర్స్, కె.వి. సుబ్బారావు,డా.వరప్రసాద్ తెలుగు సంపద సలహాదారు డా. మూర్తి రేమెళ్ళ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా సత్కారాలు చేసారు.





## నన్నయ భారతికి విజ్ఞాన సర్వస్వాలు బహూకరణ

విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంథాలయం లోని దాతలు సమర్పించిన పుస్తక భాండాగారం నన్నయభారతికి స్టెల్లా కాలేజ్ కరస్పాండెంట్ గల్లా రాజమన్నార్ డేవిడ్ విజ్ఞాన సర్వస్వాలు బహూకరించారని ఉపకులపతి ఆచార్య పద్మరాజు తెలియజేశారు.దాతలకు అభినందనలు తెలిపారు. బహూకరించిన గ్రంథాలలో ఎన్సైక్లోపీడియా బ్రిటానికా పది సంపుటాలు, ఆక్స్ఫర్డ్ నిఘంటువులు మొత్తం 25 విలువైన విజ్ఞానసర్వస్వాలు, నిఘంటువులను అందించారని ఇవి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని గ్రంథాలయ సమన్వయకర్త డా. పి విజయనిర్మల అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర గ్రంథాలయాధికారి డా.తెర్లి సింహాచలం నన్నయ భారతి కోఆర్డినేటర్ డా.తలారి వాసు, ఫ్యాకల్టీ అసోసియేట్ కే. రాజరాజేశ్వరిదేవి మల్లిపూడి సువర్ణ రాజు,పి.వి.రాజు తదితరులు పాల్గొన్నారు.



## దత్తత గ్రామంలో... జాతీయ విజ్ఞాన దినోత్సవం

జాతీయ విజ్ఞాన దినోత్సవం 2024 సందర్భంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, యుసిఎస్ టి, ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 యొక్క దత్తత గ్రామమైన వెలుగుబంద పాఠశాలలో 6, 7 మరియు 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 3 వాలంటీర్లు "దేశ పురోగతికి విద్యార్థుల పాత్ర" పై క్విజ్ మరియు ఎస్సే రైటింగ్ కండక్ట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 260 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఎర్ర అగ్నేష్ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 పిఓ డా. ఎల్. ముత్యాలనాయుడు మరియు పాఠశాల అధ్యాపకులు సతీష్ కుమార్, వెంకటలక్ష్మి, శ్రీనివాసరావు, డేవిడ్, శ్రీను మరియు కుమార్ పాల్గొన్నారు.







## బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్ విజిట్ చేసిన వీసీ

ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య కె.పద్మరాజు తాను చదువుకున్న బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్ ను విజిట్ చేసారు. నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్ కు వచ్చిన సందర్భంగా అలూమ్ని సభ్యులతో ఎన్.బి.ఏ టీమ్ సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో వీసీ పద్మరాజు హాజరై తమ కళాశాల ఔన్నత్యాన్ని తెలియజేసారు. అనంతరం కాలేజ్ అధ్యాపకులు తమ స్నేహితులతో మమేకమయ్యారు. విద్యార్థులు ఉన్నత ఆలోచనలతో ఇంజనీరింగ్ విద్యలో రాణించాలని విద్యార్థులకు సూచించారు.



## గూడెం క్యాంపస్‌లో ఆటల పోటీలు

తాడేపల్లిగూడెం క్యాంపస్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో మహిళా అధ్యాపకులు విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ ఆచార్య టి.అశోక్ ఆటల పోటీలను ప్రారంభించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.





## ఈసీఈ ఫేర్వెల్ పార్టీ

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ లోని ఈసీఈ పూర్తి చేసుకున్న విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు ఘనంగా ఫేర్వెల్ పార్టీని ఏర్పాటు చేశారు. యూనివర్సిటీలోని సెమినార్ హాల్ లో నిర్వహించిన ఫేర్వెల్ పార్టీకి అధ్యాపకులు హాజరై విద్యార్థులకు పలు సూచనలు అందజేశారు. అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు.





## సివిల్, మెకానికల్ ఫేర్వెల్ పార్టీ

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ లోని సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు ఘనంగా ఫేర్వెల్ పార్టీని ఏర్పాటు చేశారు. యూనివర్సిటీలోని ఇంజనీరింగ్ వర్క్ షాప్ బిల్డింగ్ లో నిర్వహించిన ఈ రెండు ఫేర్వెల్ పార్టీలకు ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు హాజరై విద్యార్థులకు పలు సూచనలు అందజేశారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు.



## నరసింహారావు కుమారుడు వివాహానికి హాజరైన వీసీ

ఆదికవి నన్నయ యూనివర్సిటీ అనుబంధ కళాశాలల అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.నరసింహారావు కుమారుడు వివాహానికి వీసీ ఆచార్య కె.పద్మరాజు హాజరయ్యారు. మంగళవారం ద్రాక్షారామంలో జరిగిన ఈ వివాహ కార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.



## ఈసీ మెంబర్ జ్యోతి కుమార్తె వివాహానికి హాజరైన వీసీ

ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఈసీ మెంబర్ జ్యోతి కుమార్తె వివాహానికి వీసీ ఆచార్య కె.పద్మరాజు హాజరయ్యారు. మంగళవారం రాజమండ్రిలోని కళ్యాణ మండపంలో జరిగిన ఈ వివాహ కార్యక్రమానికి హాజరై వధువు, వరులను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఈసీ ఆచార్య పి.సురేష్ వర్మ, ఆర్.జె.డి. చప్పిడి కృష్ణ, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

# వెయిట్ ఛాంపియన్ షిప్‌లో నన్నయ ప్రతిభ

**- ఆల్ ఇండియా పోటీలలో బ్రాంజ్ మెడల్ సాధించిన బైరెడ్డి రాజేశ్వరి**
**- ఖేలో ఇండియా పోటీలలో బ్రాంజ్ మెడల్ సాధించిన బైరెడ్డి చంద్రిక**
**- క్రీడాకారులను అభినందించిన వీసీ ఆచార్య కె.పద్మరాజు**



ఆల్ ఇండియా అండ్ ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్ లో ఆదికవి నన్నయ యూనివర్సిటీ విద్యార్థులు ప్రతిభ కనబరచి రెండు బ్రాంజ్ మెడల్స్ ను సాధించారని వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. శుక్రవారం యూనివర్సిటీ వీసీ కార్యలయంలో క్రీడాకారులను అభినందించి మెడల్స్ బహుకరించారు. దీనికి సంబంధించిన వివరాలను వీసీ తెలియజేస్తూ ఆదికవి నన్నయ యూనివర్సిటీ, డి.ఆర్.కె.రెడ్డి ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ లో డిప్లమా ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రథమ సంవత్సరం చదువుతున్న వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులు బైరెడ్డి రాజేశ్వరి, బైరెడ్డి చంద్రిక లు ఆల్ ఇండియా అండ్ ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్ లో చక్కని ప్రతిభ కనబరచి బ్రాంజ్ మెడల్స్ సాధించారని అన్నారు. ఆల్ ఇండియా వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ 45 కేజీల వెయిట్ కేటగిరిలో బైరెడ్డి రాజేశ్వరి, ఖేలో ఇండియా పోటీల్లో 49 కేజీల కేటగిరిలో బ్రాంజ్ మెడల్ సాధించిన బైరెడ్డి చంద్రిక లను అభినందించారు. జాతీయస్థాయిలో విశ్వవిద్యాలయానికి రెండు మెడల్స్ రావడం హర్షనీయమని అన్నారు. క్రీడాకారులు ఎంతో ప్రతిభతో ఆదికవి నన్నయ విద్యాలయం సత్తాను దేశ వ్యాప్తంగా చాటుతున్నారని తెలిపారు. భవిష్యత్ లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని క్రీడాకారులకు సూచించారు. అమ్మాయిలను క్రీడల్లో ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను, కోచ్ లను వీసీ అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ప్రిన్సిపాల్ డా.కె.సుబ్బారావు, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డా.బి.రామ్ గోపాల్, పీడీ డా.బి.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ డెంటల్ క్యాంప్



ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ జాతీయ సేవాపథకం యూనిట్స్ పల్ల కడియం గ్రామంలో లెనోవా డెంటల్ కాలేజీ సహకారంతో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మందికి పైగా గ్రామస్థులకు స్కూలు విద్యార్థిని విద్యార్థులకు డెంటల్ చెకింగ్ మరియు దంత ఆరోగ్య సూత్రాలను డాక్టర్లు వివరించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ప్రసాద్ హై స్కూల్ హెడ్మాస్టర్ కామేశ్వరరావు, ఇతర ఉపాధ్యాయులు డెంటల్ కాలేజీ విభాగాధిపతి, డాక్టర్లు, పీజీ డెంటల్ విద్యార్థినీ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. అప్పలరాజు, డా.శిరీష మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు గ్రామప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం చేయడానికి అనుమతి ఇచ్చిన వీసీ ప్రొఫెసర్ పద్మరాజు, రిజిస్ట్రార్ సుధాకర్, ప్రిన్సిపాల్ డా.వెంకటేశ్వరరావు, విభాగాధిపతి డా.కేజియారాణి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ధన్యవాదాలు తెలియజేశారు.

# కాకినాడ క్యాంపస్‌ను పరిశీలించిన వీసీ

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాకినాడ ఎం.ఎస్.ఎన్. క్యాంపస్ ను సోమవారం వీసీ ఆచార్య కె.పద్మరాజు పరిశీలించారు. క్యాంపస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.ప్రశాంతిశ్రీ వీసీకి స్వాగతం పలికి శాలువాతో సన్మానించి అభినందించారు. కాకినాడ క్యాంపస్ లోని వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. కాకినాడ క్యాంపస్ ను విద్యా, పరిశోధన కేంద్రంగా అభివృద్ధి చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఇంజనీర్ డా.కె.నూకరత్నం, క్యాంపస్ అధ్యాపకులు పాల్గొన్నారు.



## డాక్టరేట్ అందుకున్న ఆర్.సాంబశివరావు



ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ సహాయ ఆచార్యులు ఆర్.సాంబశివరావుకు డాక్టరేట్ అవార్డును వీసీ ఆచార్య కె పద్మరాజు అందజేసి అభినందించారు. విద్యా కళాశాల అధ్యాపకులు సాంబశివరావు ద్రవిడ విశ్వవిద్యాలయం విద్యా శాఖలో ఆచార్య ఎల్ కె ఎం బాబురావు చౌదరి పర్యవేక్షణలో 'తూర్పుగోదావరి జిల్లాలో గల ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యం పై ఒత్తిడి ప్రభావం' అనే అంశంపై కుప్పంలోని ద్రావిడ విశ్వవిద్యాలయం పిహెచ్డి ప్రదానం చేసింది. పీహెచ్డీ ధ్రువపత్రాన్ని సాంబశివరావుకు వీసీ ఆచార్య కె.పద్మరాజు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా తెలుగు మరియు సంస్కృత అకాడమీ ఆంధ్రప్రదేశ్ ముద్రించిన డీఎస్సీ స్కూల్ అసిస్టెంట్ గణిత శాస్త్ర పుస్తకాన్ని వీసీ ఆవిష్కరించారు. పుస్తక రచయితల్లో ఒకరైన సాంబశివరావును అభినందించారు. రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్, ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. సుబ్బారావు మరియు విశ్వవిద్యాలయ అధికారులు, విభాగ అధ్యాపకులు సాంబశివరావును అభినందించారు.




## యువ సంవద్ ప్రోగ్రాంలో గూడెం విద్యార్థులు

తాడేపల్లిగూడెంలోని డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన యువసంవద్ కార్యక్రమంలో భాగంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం విద్యార్థులు "విజన్ 2047 – నేషన్స్ ఫ్యూచర్ ట్రాన్స్ఫార్మింగ్" అనే జ్ఞానోదయ బహిరంగ చర్చలో ఉత్సాహంగా పాల్గొన్నారు. దేశాభివృద్ధి మరియు యువ తరం యొక్క సమగ్ర వృద్ధిపై వారి దృక్కోణాలను వ్యక్తీకరించడానికి యువతకు ఈ కార్యక్రమం ఒక వేదికను అందించింది. ఆదికవి నన్నయ యూనివర్శిటీకి చెందిన విద్యార్థులు దేశ ప్రగతి మరియు సమాజంలో యువత సాధికారత కోసం తమ దార్శనికమైన అంతర్దృష్టిని పంచుకుంటూ, చర్చ అంతా ప్రశంసనీయమైన ఉత్సాహాన్ని ప్రదర్శించారు. అందరికీ ఉజ్వల భవిష్యత్తును నిర్ధారించడానికి సమగ్ర విధానాలు, స్థిరమైన అభ్యాసాలు మరియు నైపుణ్య అభివృద్ధికి అవకాశాల అవసరాన్ని నన్నయ విద్యార్థులు తెలియజేసారు.

ప్రచురణ : మీడియా సెల్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం-రాజమహేంద్రవరం, ఈమెయిల్ :- nannayavani@aknu.edu.in